ప్రకాశం జిల్లా Date: 21.02.2024

లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంతో తాళం వేసిన మీ ఇళ్ళు భద్రం:ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి.పరమేశ్వర రెడ్డి ఐ.పి.యస్ గారు.

ఇళ్లకు తాళాలు వేసి బయటి ప్రాంతాలకు వెళ్లేవారు లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం (LHMS) యాప్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి:జిల్లా ఎస్పీ గారు

లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంతో తాళం వేసిన ఇళ్లల్లో దొంగతనాలకు చెక్:జిల్లా ఎస్పీ గారు

LHMS పెట్టుకున్న ఇంటిపై పోలీస్ వారి డేగ కన్ను

"లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం"(LHMS)తో తాళం వేసిన ఇళ్లల్లో దొంగతనాలు జరుగకుండా జిల్లాలో పోలీసులు ఉచిత సేవలు అందిస్తునారని, ఈ యాప్ సేవలు జిల్లా ప్రజలు విస్తృతంగా సద్వినియోగం చేసుకునేలా చేసి నేరాలకు అడ్డుకట్ట వేసేలా జిల్లా ఎస్పీ గారు చర్యలు తీసుకుంటున్నారు.

లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం"(LHMS) సేవలు వినియోగించుకునేందుకు ప్రజలు తమ అండ్రాయిడ్ మొబైల్ లోని గూగుల్ ప్లే స్టోర్ నుండి"లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం" యాప్ ను డౌన్ లోడ్ చేసుకోని తమ వివరాలతో రిజిస్ట్రార్ అవ్వాలి. ఎప్పుడైనా ఊళ్లకు వెళ్లే సమయంలో LHMS యాప్ లో పోలీసు వాచ్ రిక్వెస్ట్ ను ఎంపిక చేసుకోవాలి. వారు ఏ రోజు ఏ సమయంలో ఇంటి నుండి ఊరికి వెళ్లనున్నారు, తిరిగి ఎప్పుడు రానున్నారో వంటి వివరాలను అందులో పూరించి సందేశం పంపాలి. ఆ తర్వాత  జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నడిచే కమాండ్ కంట్రోల్ రూం కు ఆ సందేశం వెళ్తుంది. అక్కడి నుండి  సంబంధిత పోలీసులకు సమాచారం చేరుతుంది. ఇంటర్నెట్ ప్రోటోకాల్ బేస్డ్ (ఐ.పి.) వై-ఫై కెమెరాలను ఆ ఇంట్లో సంబంధిత పోలీసులు వచ్చి ఉచితంగా అమర్చుతారు.

రిక్వెస్ట్ పోలీసు వాచ్ లో పేర్కొన్న నిర్దేశిత సమయంలో ఆ ఇంట్లో ఎలాంటి అనుమానాస్పద కదలికలు ఉన్నా వెంటనే LHMS కెమరా ద్వారా పోలీస్ స్టేషన్ లో సైరన్ మోగుతుంది. తద్వారా పోలీసులు ఆ ఇంటికి చేరుకుని దొంగలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకునే వీలు అవుతుంది.

ఇళ్లల్లో  దొంగతనాల నియంత్రణకు పోలీసు పరంగా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టడుతున్నామని, జిల్లాలో లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం ద్వారా పోలీసు నిఘా ఉంచేందుకు అవసరమైన ఐ.పి.బేస్డ్ కెమెరాలు అందుబాటులో ఉంచామని కావున లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం (LHMS ) యాప్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ గారు ప్రజలను కోరారు. LHMS పై ప్రజలకు అవగాహనతో పాటు ఉపయోగించడం వలన జరిగే ప్రయోజనాల గురించి తెలియపరచాలని పోలీస్ అధికారులను ఎస్పీ గారు ఆదేశించారు.

లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంలో రిజిష్టర్ కావడం, రిక్వెస్ట్ పోలీస్ వాచ్ పంపడం తదితర విషయాల్లో ఏవైనా సందేహాల నివృత్తి కోసం స్థానిక పోలీస్ స్టేషన్ లో మరియు జిల్లా కంట్రోల్ రూమ్ *9121102276* నంబర్ కు ఫోన్ లేదా వ్యాట్సాప్ ద్వారా సంప్రదించవచ్చని జిల్లా ప్రజలకు ఎస్పీ గారు తెలియజేసారు.

